మేకార్తి దినపత్రిక
PRGI NO: TGTEL/25/A2356

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన
మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

మంగళవారం 11-11-2025 | పేజీలు : 8 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 66 | WWW.MEKARTHI DINAPATRIKA.COM



## పాతబస్తీలో డ్రగ్స్ రాకెట్

# అరాచకాలు

**మజ్లిస్ పార్టీ డ్రగ్స్ రాకెట్‌తో హిందూ అమ్మాయిల పట్ల దారుణాలు**

**అత్యాచారాల ద్వారా వారి జీవితాన్ని ధ్వంసం చేస్తున్నారు**

**కేంద్ర సహాయ మంత్రి బంది సంజయ్**

హైదరాబాద్: పాతబస్తీలో మజ్లిస్ పార్టీ శక్తుల పరిరక్షణలో డ్రగ్స్ గుంపులు హిందూ బాలికలను లక్ష్యంగా చేసుకుని అదో వరుసగా అపహరణలు, అత్యాచారాల ద్వారా వారి జీవితాన్ని ధ్వంసం చేస్తున్నాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిపై బంది సంజయ్ తీవ్ర ఆరోపణల విసురేశారు. ఆదివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన వ్యాఖ్యానించారు. పోలీసు దర్యాప్తిలో కనీసం ప్రాథమిక విచారణతోనే స్పందించకపోవడం ఆయనకు మినహాయింపు లేదని తెలిపారు. మద్యం, డ్రగ్స్ ముఠాలు పాఠశాలల చుట్టూ దాడులు చేస్తూనే ఉన్నాయని, ముఖ్యంగా హిందూ యువత చదువుకునే స్కూల్స్‌ను గణనీయంగా

(మిగతా 2వ పేజీలో)

# 2034 వరకు కాంగ్రెస్ పాలన కొనసాగుతుంది: సీఎం రేవంత్

**2028లో ఎన్నికలు రావు, 2029లో జమిలీ ఓటింగ్**

**పదేళ్లలో శతాబ్ద స్థాయి అభివృద్ధి ప్రణాళికలు**

**కాలేజీలు సక్రమంగా నడిస్తే 100% ఫీజు రీయింబర్స్‌మెంట్**



హైదరాబాద్, నవంబర్ 10 : "అసెంబ్లీ ఎన్నికలు 2028 డిసెంబర్‌లో జరగవు. 2029 జూన్‌లో జమిలీ ఎన్నికలు జరుగుతాయి. ఆ ఎన్నికల తర్వాత ఐదేళ్లలో కూడా కాంగ్రెస్ పాలన కొనసాగుతుంది. అంటే 2034 జూన్ వరకు తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలో ఉంటుంది" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. "పదేళ్లలో శతాబ్దానికి సరిపడే అభివృద్ధి ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తాం. 2004 నుంచి 2014 వరకు సాగిన అభివృద్ధి ఆగిపోయిందిబీ 2024%-%34 మధ్య దానిని పునఃప్రారంభిస్తాం. ఇప్పటి వరకు రెండు సంవత్సరాలు పూర్తయ్యాయి, మిగిలిన ఎనిమిదేళ్లలో అన్ని లక్ష్యాలు నెరవేర్చుతాం" అన్నారు.

**సీబీఐ విచారణలో మూడు నెలల ఆలస్యం**

"కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవకతవకలను వెలికి తీయడానికి ఘోష్ కమిషన్ ఏర్పాటు చేశాం. దానిపై బీఆర్ఎస్ నేతలు ఆరోపణలు చేయడం విచారకరం. అందుకే అసెంబ్లీలో చర్చించి సీబీఐకి విచారణ అప్పగించాం. కానీ మూడు నెలలు గడిచినా కేసు దర్యాప్తు ప్రారంభం కాలేదు. సీబీఐని ఎవరు అడ్డుకుంటున్నారో మీడియా తేల్చాలి" అని



## ఆరు హామీల పేరుతో కాంగ్రెస్ మోసం: కేటీఆర్

# అందెశ్రీ ఆలోచనలు.. తెలంగాణ ఆత్మ

• ఆయన మరణం మేధో ప్రపంచంలో పూడ్చలేని లోటు • ఎక్స్ వేదికగా తెలుగులో ప్రధాని మోదీ సంతాపం

తెలంగాణ మట్టి కవి, ప్రముఖ రచయిత అందెశ్రీ(64) హఠాన్మరణం పట్ల ప్రధాని మోడీ సంతాపం తెలిపారు. ఈ మేరకు తెలుగులో ట్వీట్ పెట్టారు. 'అందెశ్రీ మరణం మన సాంస్కృతిక, మేధో ప్రపంచంలో పూడ్చలేని లోటు. ఆయన ఆలోచనలు తెలంగాణ ఆత్మను ప్రతిబింబిస్తాయి. ఒక గొప్ప కవి, మేధావి అయిన ఆయన, ప్రజల పోరాటాలకు, ఆకాంక్షలకు, అకుంఠిత స్ఫూర్తికి గొంతుకగా నిలిచారు. ఆయన పదాలకు హృదయాలను కదిలించే శక్తి, అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలను ఏకం చేసే శక్తి, ప్రజల సాంఘిక హృదయ స్పందనకి రూపం ఇచ్చే శక్తి ఉన్నాయి. ఆయన సామాజిక స్పృహను, సాహితీ సౌందర్యంతో మిళితం చేసిన విధానం అద్వితీయం. వారి కుటుంబ సభ్యులకు, అభిమానులకు నా ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నాను. ఓం శాంతి' అని మోడీ ట్వీట్‌లో పేర్కొన్నారు.



# గోపీనాథ్ నిజంగా జూన్ 6న చనిపోయారా? లేక 8ననా?

**నా కొడుకు మరణం మర్మంగా మారింది**

**మాగంటి తల్లి మహానందకుమారి ఆవేదన**

**ఆస్పత్రిలోకే అనుమతి ఇవ్వలేదని ఆరోపణ**



# ఉపఎన్నికల్లో కాంగ్రెస్‌కే ఘన విజయం

**30 నుండి 50 వేల మెజారిటీతో గెలుస్తాం**

**బీఆర్ఎస్, బీజేపీలు ఓటర్లను గందరగోళపరచే కుట్రల్లో పడ్డాయి: మహేశ్‌గౌడ్**

**అభివృద్ధి కోసం కాంగ్రెస్‌కే ఓటు వేయాలి: ఉపముఖ్యమంత్రి భట్టి**



హైదరాబాద్: "బీఆర్ఎస్ లేదా బీజేపీకి ఓటు వేస్తే, అది నోటా గుర్తుకు వేసినట్టే అవుతుంది" అని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 30 నుండి 50 వేల ఓట్ల మెజారిటీతో విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం యూసుఫ్‌గూడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పలువురు మంత్రులతో కలిసి మాట్లాడారు. పదేళ్ల పాలనలో ప్రజల విశ్వాసం కోల్పోయిన బీఆర్ఎస్‌ను అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఓడించారని, ఇప్పుడు ఫేక్ సర్వేలు చూపించి ప్రజలను మభ్యపెట్టాలని ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. మహేశ్‌గౌడ్ మాట్లాడుతూ, 'రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి పనులు ప్రారంభించడంతో ప్రజలు మళ్లీ కాంగ్రెస్ వైపు ఆకర్షితులవుతున్నారు. దీనితో భయపడి బీజేపీ, బీఆర్ఎస్ కలసి కుట్రలు చేస్తున్నారు" అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థిపై జరుగుతున్న దుష్ప్రచారం ఓటమి భయమేనని చెప్పారు. "మాగంటి కుటుంబ విషయాన్ని బజారున పెట్టింది కాంగ్రెస్ కాదు, కానీ కేటీఆర్ మాగంటి తల్లికి సమాధానం చెప్పాలి" అని వ్యాఖ్యానించారు.

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ, "దేశంలో ఎక్కడా లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను సమర్థంగా అమలు చేస్తోంది" అన్నారు. బలహీన వర్గాలకు ప్రాధాన్యమిస్తూ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌యాదవ్‌ను ఎంపిక చేసిందని తెలిపారు. ఆయన పదవిలో లేకపోయినా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారని, అటువంటి అభ్యర్థిని గెలిపించాలని పిలుపునిచ్చారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ,

(మిగతా 2వ పేజీలో)



## కేసీఆర్ అడుగుజాడల్లోనే

# రేవంత్

**ఇళ్లు ఇస్తామని చెబుతూ ప్రజలను మోసం చేసే పద్ధతిని కొనసాగిస్తున్న సీఎం రేవంత్**

**జూబ్లీహిల్స్‌లో మజ్లిస్ నాయకుల దౌర్జన్యాలు పెరుగుతున్నాయి: కిషన్‌రెడ్డి**

హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా మాజీ సీఎం కేసీఆర్ బాటలోనే నడుస్తున్నారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. ఆదివారం జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారంలో భాగంగా ఆయన పాదయాత్ర నిర్వహించి ప్రజలతో మాట్లాడారు. "కేసీఆర్ ప్రభుత్వం డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇస్తామని మోసం చేసింది. ఇప్పుడు రేవంత్‌రెడ్డి ఇందిరమ్మ ఇళ్లు పేరుతో అదే మోసం చేస్తున్నారు. ఎన్నికల ముందు హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చాక మరిచిపోవడం ఈ ఇద్దరికీ అలవాటైపోయింది," అని ఆయన అన్నారు. జూబ్లీహిల్స్‌లో అభివృద్ధి ఎందుకు జరగలేదని ప్రశ్నించిన కిషన్‌రెడ్డి, "గతంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు అధికారంలో ఉండి కూడా ఈ ప్రాంతం వెనుక బాటులోనే ఉండిపోయింది. ఈ దుస్థితికి కారణం వారి నిర్లక్ష్యమే" అని అన్నారు. మజ్లిస్ నాయకులు, కార్పొరేటర్లు దౌర్జన్యాలు కొనసాగిస్తున్నారని, వీరి ఆధిపత్యం పెరిగిపోతుందని ఆయన హెచ్చరించారు. "మన పిల్లలు, మన ప్రాంతం రక్షించుకోవాలంటే బీజేపీని గెలిపించడమే మార్గం" అని

(మిగతా 2వ పేజీలో)



## సమావేశానికి ఆలస్యం..

# 10 పుష్-అప్‌లు తీసిన రాహుల్ గాంధీ

**మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ శిక్షణా శిబిరానికి ఆలస్యంగా వచ్చిన రాహుల్ గాంధీ**

**నిబంధనల ప్రకారం శిక్షగా 10 పుష్-అప్‌లు తీయాలన్న ఇన్‌ఛార్జ్**

**వెంటనే అంగీకరించి పుష్-అప్‌లు తీసిన రాహుల్**

**ఆయన్ను అనుసరించిన ఇతర జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు**

కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి ఓ సరదా శిక్ష

(మిగతా 2వ పేజీలో)

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక... మూతపడిన మద్యం దుకాణాలు

**అమల్లోకి వచ్చిన 144 సెక్షన్, కట్టుదిట్టమైన భద్రత**

**పోలింగ్ కేంద్రాల వద్ద ఐదుగురికి మించి గుమికూడటంపై నిషేధం**

**కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ మధ్య త్రిముఖ పోటీ**

**నవంబర్ 14న కౌంటింగ్ రోజు కూడా వైన్ షాపుల మూసివేత**



జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికల పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. మంగళవారం (నవంబర్ 11) పోలింగ్ జరగనున్న నేపథ్యంలో అధికార యంత్రాంగం కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టింది. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు నియోజకవర్గ వ్యాప్తంగా ఆదివారం నుంచే కఠిన ఆంక్షలు అమల్లోకి తెచ్చింది. ఎన్నికల ప్రచారం ఆదివారంతో ముగియడంతో, అధికారులు శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా నియోజకవర్గ పరిధిలోని


(మిగతా 2వ పేజీలో)

# అందెశ్రీ అస్తమయం

Special Edition

## శోకసంద్రంలో సాహితీ లోకం

### తెల్లవారుజామున ఒక్కసారిగా అస్వస్థత
### గాంధీ ఆస్పత్రి తరలింపు.. కన్నుమూత
### సీఎం రేవంత్ సహా సినీ, రాజకీయ ప్రముఖుల సంతాపం



**మేకార్తి దినపత్రిక నవంబర్ 10**

ప్రముఖ కవి, గేయ రచయిత అందెశ్రీ (64) ఇవాళ ఉదయం హఠాన్మరణం చెందారు. హైదరాబాద్ తార్నాక డివిజన్ లాలాపేటలో నివాసం ఉంటున్న ఆయన తెల్లవారుజామున ఇంట్లో ఒక్కసారిగా కుప్పకూలిపడిపోగా కుటుంబ సభ్యులు వెంటనే గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఉదయం 7:25 గంటలకు ఆయన మృతిచెందినట్టు వైద్యులు నిర్ధారించారు. దీంతో తెలంగాణ సాహితీ లోకం ఒక్కసారిగా శోకసంద్రంలో మునిగిపోయింది. 1961 జూలై 18న సిద్దిపేట జిల్లా మద్దూరు మండల పరిధిలోని రేబర్తి గ్రామంలో జన్మించిన ఆయన అసలు పేరు ఎల్లయ్య. ఆయనకు ముగ్గురు కుమార్తెలు.. ఓ కుమారుడు ఉన్నారు. అందెశ్రీ హఠాన్మరణం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మరణంతో తెలంగాణ సాహితీ శిఖరం నేలకూలిందంటూ సంతాపం ప్రకటించారు. ప్రభుత్వ అధికార లాంఛనాలతో అంత్యక్రియలు జరిపేందుకు చర్యలు తీసుకోవాలని సీఎస్‌ను ఆదేశించారు. అలాగే ఏపీ సీఎం చంద్రబాబు, మాజీ సీఎం కేసీఆర్ సహా మంత్రులు, రాజకీయ పార్టీల ముఖ్య నేతలు, సాహితీ, సినీ ప్రముఖులు అందెశ్రీ మరణం పట్ల సంతాపం తెలిపారు. ఆయన అంత్యక్రియలు రేపు మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్‌లో జరగనున్నాయి.

## సినీ, సాహితీ ప్రస్థానం..

గొర్రెల కాపరిగా జీవన ప్రస్థానాన్ని ప్రారంభించిన ఆయన భవన నిర్మాణ కార్మికుడిగా కూడా పని చేశారు. పాఠశాల చదువు లేకుండానే మేటి రచయితగా రాణించారు. తన రచనలతో తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. తెలంగాణ రాష్ట్ర గీతం 'జయ జయహే తెలంగాణ' ఆయన రాసిందే. 'మాయమైపోతున్నడమ్మా' పాటతో ప్రజల్లో విశేషమైన పేరును సంపాదించుకున్నారు. ఆశువు కవిత్వం చెప్పడంలో అందెశ్రీ దిట్ట. సినీ రంగానికి సైతం ఆయన సేవలందించారు. 2006లో 'గంగ' సినిమాకు గాను అందెశ్రీకి నంది పురస్కారం లభించింది. 2014లో అకాడమీ ఆఫ్ యూనివర్సల్ గ్లోబల్ పీస్ డాక్టరేట్, 2015లో దాశరథి సాహితీ పురస్కారం, 2015లో రావూరి భరద్వాజ సాహితీ పురస్కారం, 2022లో జానకమ్మ జాతీయ పురస్కారం, 2024లో దాశరథి కృష్ణమాచార్య సాహితీ పురస్కారం, లోక్‌నాయక్ పురస్కారంతోపాటు కాకతీయ యూనివర్సిటీ నుంచి అందెశ్రీ గౌరవ డాక్టరేట్ అందుకున్నారు.

## త్వరగా బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని విద్యార్థులు ధర్నా రాస్తారోకో

**మేకార్తి దినపత్రిక నవంబర్ 10 గంభీరావుపేట మండల రిపోర్టర్**




రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రానికి చెందినటువంటి విద్యార్థులు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఏబీవీపీ జిల్లా కన్వీనర్ రాజు ఏబీవీపీ ఎస్ఎఫ్ఎస్ జిల్లా కన్వీనర్ గోండ్లే తిరుపతి మాట్లాడుతూ లింగన్నపేట గంభీరావుపేట మధ్యలో ఉన్నటువంటి బ్రిడ్జి నిర్మాణం చేయకపోవడం వల్ల అదేవిధంగా తాత్కాలిక మరమ్మతులు చేయకపోవడం వల్ల విద్యార్థులకు తీవ్ర ఇబ్బంది కలుగుతుంది గంభీ రావుపేట మండల కేంద్రానికి చెందినటువంటి విద్యార్థులకు అదేవిధంగా ముస్తాబాద్ మండల కేంద్రానికి చెందినటువంటి విద్యార్థులకు గంభీరావుపేటకు వెళ్లాలంటే తీవ్ర ఇబ్బంది కలుగుతుంది లింగన్నపేటలో దిగి వాగులోనుండి నడుచుకుంటూ వెళ్లే పరిస్థితి నర్మల క్యాంపులో దిగి గంభీరావుపేటకు నడుచుకుంటూ వెళ్లే పరిస్థితి విద్యార్థులకు చదువుకు దూరమయ్యే పరిస్థితి నెలకొంది ఇప్పటికైనా త్వరితగతిన బ్రిడ్జి నిర్మాణాన్ని చేపట్టి తాత్కాలిక రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేసి అందుబాటులోకి తేవలసిందిగా డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో వచ్చి నాలుగు రోజుల్లో తాత్కాలిక మరమ్మతులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

## కురుమ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి..

- కుర్మజాతి స్థితిగతులు మారాలి.
- కురుమ యువ చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షులు గొరిగ నరసింహ..




**మేకార్తి, దినపత్రిక నవంబర్ 09:**

కుర్మజాతి స్థితిగతులు మారి అభివృద్ధి చెందాలంటే వెంటనే రాష్ట్ర ప్రభుత్వం కురుమ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కురుమ యువ చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షులు గొరిగ నరసింహ కురుమ డిమాండ్ చేశారు. ఆదివారం బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో కురుమ యువ చైతన్య సమితి రాష్ట్రస్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి అధ్యక్షులు గోరిగ నరసింహ హాజరై మాట్లాడుతూ దొడ్డి కొమరయ్య విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేయాలని కోరారు. కార్పొరేషన్ ఏర్పాటు చేసి పాలక మండలిని నియమించి ప్రత్యేక నిధులు కేటాయించాలన్నారు. కురుమలకు రాజ్యాధికారం రాజకీయ రంగాలలో వాటా కల్పించాలని డిమాండ్ చేశారు. జనగామ జిల్లాకు దొడ్డి కొమరయ్య పేరు ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొడ పోచయ్య కురుమ, లీగల్ అడ్వైజర్ ప్రసన్న కమార్, మహేందర్, వెంకటేష్, సత్యనారాయణ, రమేష్, బండారి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## సిద్దిపేటజిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఆకస్మిక తనిఖీ

**మేకార్తి దినపత్రిక నవంబర్ 10**
**సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**



చేర్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సిద్దిపేట జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కే. రవీందర్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. కళాశాలలో అర్ధ వార్షిక పరీక్షలు జరుగుతుండగా తరగతి గదులను పరిశీలించి విద్యార్థులను కలిసి సిలబస్ ఏ విధంగా జరుగుతుంది, పరీక్షలు ఎలా ప్రిపేర్ అవుతున్నారని అడిగి తెలుసుకున్నారు. కళాశాల ప్రిన్సిపల్ ఎన్. జ్యోతి నుండి కళాశాల పూర్తి ఇన్ఫర్మేషన్ అడిగి తెలుసుకున్నారు. తదనంతరం అధ్యాపక బృందంతో సమావేశాన్ని ఏర్పాటు చేసి వారి యొక్క టీచింగ్ డైరీ ని, హాజరు నమోదు రిజిస్టరు, ఇయర్ ప్లాన్స్ పూర్తిగా తనిఖీ చేశారు. డిసెంబర్ 31లోగా పూర్తి చేయాలని, విద్యార్థుల హాజరు శాతాన్ని 70 శాతానికి పెంచాలని, ఉత్తీర్ణత శాతాన్ని పెంచి వచ్చే విద్యా సంవత్సరంలో అడ్మిషన్ శాతాన్ని పెంచాలని తగు సూచనలు ఇచ్చారు. ప్రిన్సిపాల్ జ్యోతి నుండి ఆఫీసుకు సంబంధించిన అన్ని రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి అన్ని రికార్డు రిజిస్టర్లు చాలా బాగా ఉన్నాయని మంచిగా మెయింటైన్ చేస్తున్నారని కొనియాడారు. ప్రిన్సిపల్ ఎన్. జ్యోతి మాట్లాడుతూ కళాశాలను అన్ని రకాలుగా అభివృద్ధి చేసి ఉత్తీర్ణత శాతాన్ని అడ్మిషన్స్ ను పెంచుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక మరియు అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

# ప్రతి చివరి గింజ వరకు కొనుగోలు చేయడం ప్రజా ప్రభుత్వం లక్ష్యం

**మేకార్తి దినపత్రిక నవంబర్ 10 జనగామ ప్రతినిధి కర్రోల్ల అన్నమ్మ.**



తెలంగాణ రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశాల మేరకు రఘునాథ్ పల్లి మండలం కంచన పల్లి గ్రామంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభించడం జరిగింది. ముఖ్య అతిధులుగా జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు ,జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ పాల్గొని రైతుల కోసం ప్రభుత్వం ఆధ్వర్యంలో ఎన్ని రకాలుగా అభివృద్ధి పనులు చేస్తున్నారో క్లుప్తంగా మాట్లాడినారు.
ఈ సందర్భంగా కంచన పల్లి పిఏసిఎస్ పాలకవర్గం మరియు రైతులు పిఏసిఎస్ నూతన భవనం నిర్మాణం కోసం వారు కోరగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మరియు ఎంపి కడియం కావ్య సహకారంతో చేయిస్తాము అని నాయకులు హామీ ఇచ్చారు.అక్కడి రైతులు ఏఎంసి చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ ని ప్రత్యేకంగా కలిసి మక్కల కొనుగోలు కేంద్రం పిఏసిఎస్ పరిధిలోనే ఏర్పాటు చేయాలని కోరగా మక్కల కొనుగోలు కేంద్రం త్వరలోనే ఏర్పాటు చేయిస్తాము అని అన్నారు. అదేవిధంగా రైతులకు ఇబ్బందులు లేకుండా టార్పలిన్ లు, ప్యాడీ క్లీనర్లు అందుబాటు ఉన్నాయి అని అన్నారు.దానితో అక్కడ రైతులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, కంచన పల్లి పిఏసిఎస్ చైర్మన్ అయితే జయ రాములు, డి సి సిబ్యాంకు ఆడిటర్ ఉమ శంకర్, ఏ ఈ ఓకరుణాకర్, సీఈఓ ప్రశాంత్,రఘునాథ్ పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోళ్ల రవి , పిఏసిఎస్ పాలకవర్గ సభ్యులు మూడ ధర్మ నాయక్, కడుదుల విజయ్, పాసులు ఏలీయా,మహేష్, వెంకటేశ్వర్లు, చల్ల ధర్మారెడ్డి, ఏఎంసి డైరెక్టర్లు పర్శ సిద్దేష్ , ఎండీ భాష్మియా, తోటకూరి రమేష్ యాదవ్, బండ కుమార్,నామాల శ్రీనివాస్,బోట్ల నర్సింగరావు , శీలం కొండల్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లోనే సోమాజి,సీనియర్ నాయకులు లోనే రవీందర్ ,రంగోజు ఈశ్వరయ్య, కడుదుల హరినాథ్, వల్లాల పురుషోత్తం,గొల్లూరి ఏలీయా, ఓరుగంటి మనోహర్, మదరపు తిజు,బిక్షపతి, శ్రవణ్, వాడపల్లి జానీ,లోనే నితిన్,తాళ్ళపల్లి సందీప్ ,రాజు,శ్రీకాంత్,గ్రామ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర గీతం రచయిత అందెశ్రీ అస్తమయం

**- డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీత కర్రోల్ల నవజీవన్.**



**మేకార్తి దినపత్రిక నవంబర్ 10**

తెలుగు సాహిత్యానికి, తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకలైన గేయ కవి డాక్టర్ అందెశ్రీ మృతి అత్యంత విషాదకరం అని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీత కర్రోల్ల నవజీవన్ అన్నారు.ప్రజాకవి పాటల శిఖరం. తెలంగాణ సాహిత్య రంగంలో, తనదైన శైలిని ప్రదర్శించిన రచయిత. తెలంగాణ సామాజిక, ప్రజా ఉద్యమాలో ప్రత్యేక రాష్ట్ర సాధనలో , పాటలతో, మాటతో ప్రజలను చైతన్యపరిచి, పోరాట ఉత్తేజాన్ని నింపిన ఆటగాడు, ఉమ్మడి వరంగల్ జిల్లా మద్దూరు మండల రేబర్తి గ్రామానికి చెందిన వ్యక్తి మహాకవి అందెశ్రీ . మన ప్రాంతానికి చెందిన వ్యక్తి కావడం గర్వకారణము, ఎన్నో అవమానాలు ఎన్నో నిర్బంధాలు, కష్టాలు, కన్నీళ్లు పేదరికంతో ముందుకుసాగాడు. దళిత బహుజన ప్రతినిధిగా తెలంగాణ నిప్పురవ్వ లావాలా రగిలే జ్వాల. వలె తన మాట పాట సాగింది. ప్రజా సమూహంలో తనదైన ఉద్యమ స్ఫూర్తిగా నింపాడు. తెలంగాణ రాష్ట్రములో ప్రజాపాలన ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జయ,జయ జయహే, తెలంగాణ గీతాన్ని రాష్ట్ర గీతంగా ప్రకటించడంతో తన ఆనందానికి హద్దులు లేవని చెప్పడంతో సహా, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన సాహిత్యాన్ని రాష్ట్ర ప్రజలకు తన పాటను, అంకితం చేయడంతో, ప్రజల మదిలో స్థిర కాలం గుర్తుంచుకుండేలా మిగిలిపోయారని అని అన్నారు.

# విద్యార్థులకు ఇచ్చిన ఎన్నికల హామీల అమలు ఇంకెప్పుడు?

**- ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థులకు సౌకర్యాలు కల్పించాలి**
**- విద్యను వ్యాపారం చేస్తున్న ప్రైవేట్ విద్యాసంస్థల్ని సీజ్ చేయాలి**
**- విద్యాశాఖకు ప్రత్యేక మంత్రిని కేటాయించాలి**
**- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి**

**మేకార్తీకదీపం నవంబర్ 10 ప్రతినిధి**



రాజన్న సిరిసిల్ల జిల్లా: తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 23 నెలలు కావస్తున్న విద్యార్థులకు ఇచ్చిన హామీలను ఒక్కటి కూడా అమలు చేయలేదని, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు,సంక్షేమ హాస్టళ్లు సమస్యలకు నిలయంగా మారాయని అందులో చదువుతున్న విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని,నేడు సీఎం రేవంత్ రెడ్డి వద్ద విద్యాశాఖ ఉన్న అపాయింట్ లు ఇవ్వక సమస్యలు పరిష్కారం కావడం లేదని రాష్ట్రంలో విద్యాశాఖకు ప్రత్యేక మంత్రి నీ నియమిస్తానే సమస్యలు పరిష్కారం అవుతాయని, విద్యను వ్యాపారంగా మారుస్తూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ నిబంధనలు పాటించని ప్రైవేట్ విద్యాసంస్థలను సీజ్ చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి డిమాండ్ చేశారు.రాజన్న సిరిసిల్ల జిల్లా ఏఐఎస్ఎఫ్ జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం జిల్లా అధ్యక్షుడు కుర్ర రాకేష్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా మణికంఠ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలు పరిష్కరించడంలో పాలకులు విఫలమవుతున్నారని. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో విద్యార్థులకు అనేక హామీలు ఇచ్చిందని విద్యార్థినులకు ఎలక్ట్రిక్ స్కూటీలు, లాప్టాప్ లు, ప్రతి విద్యార్థి ఇంటింటికి ఉచిత వైఫై, ఐదు లక్షల విద్య భరోసా కార్డు అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 23 నెలలైనా ఒక్క హామీ అమలు చేయలేదని విద్యార్థులకు ఇస్తామన్న ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిలు , స్కాలర్షిప్లు ఇవ్వకుండా విద్యార్థులను వేధిస్తుందని, ప్రభుత్వ పాఠశాలలో కళాశాలలో సంక్షేమ హాస్టల్ సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయని హాస్టల్ విద్యార్థులందరికీ చలికాలం దృష్ట్యా ఇబ్బందులు కాకుండా చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనాన్ని ప్రవేశపెట్టాలని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని, ఖాళీగా ఉన్న టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, సీఎం రేవంత్ రెడ్డి వద్ద విద్యాశాఖ ఉన్న విద్యార్థుల సమస్యలు పరిష్కారం కావడం లేదని సీఎంకు విద్యారంగ సమస్యలపై కలిసి విన్నవించే పరిస్థితి లేదని విద్యాశాఖ ప్రత్యేక మంత్రి కేటాయించడం ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని, రాష్ట్రంలో నిబంధనలు,నాణ్యత ప్రమాణాలు పాటించకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న ప్రవేట్ విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని మణికంఠ డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మంద అనిల్, జిల్లా ఉపాధ్యక్షుడు ఆదిత్య, బండి ప్రణయ్, తాలూక శివసాయి

# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ కె. హైమావతి**

**మే కార్తి దినపత్రిక నవంబర్ 10 సిద్దిపేట మండల రిపోర్టర్ రంజిత్ కుమార్**





ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వచ్చిన దరఖాస్తులను సత్వరంగా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అన్నారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి తమ సమస్యల జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ లతో కలిసి జిల్లా కలెక్టర్వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..ప్రజలు తమ సమస్యలు పరిష్కారంఅవుతాయని నమ్మకంతో ప్రజావాణి కార్యక్రమానికి వచ్చేసి అందజేసినఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హతల మేరకు వెంటనే పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో పరిష్కారం కోసం వచ్చేసిన ప్రజల నుండి మొత్తం 200 దరఖాస్తులు తీసుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగ రాజమ్మ, జిల్లా అధికారులు తదితరులుపాల్గొన్నారు.

# మానవత్వం చాటిన కొమురవెల్లి ఎస్ఐ రాజు

**మేకార్తి దినపత్రిక అక్టోబర్ 10 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**



కన్నవారు, బంధువులు ఉన్నా.. వృద్ధాప్యంలో ఆదరణ కరువై నిరాశ్రయురాలిగా మారిన ఓ అవ్వకు కొమురవెల్లి ఎస్ఐ అండగా నిలిచారు. వివరాల్లోకి వెళితే, ఐనాపూర్ గ్రామానికి చెందిన జోగ్రీగల బాలనర్సవ్వ (80) అనే వృద్ధురాలు, కుటుంబ సభ్యుల ఆదరణ లేక కొద్ది రోజులుగా కొమురవెల్లి మల్లన్న స్వామి ఆలయ ప్రాంగణంలో భిక్షాటన చేస్తూ జీవనం సాగిస్తోంది. విధుల్లో భాగంగా ఆలయ పరిసరాలను పరిశీలిస్తున్న ఎస్ఐ దృష్టికి దీనస్థితిలో ఉన్న బాలనర్సవ్వ కనిపించింది. ఆమె పరిస్థితిని చూసి చలించిపోయిన ఆయన, వెంటనే ఆమె వివరాలు సేకరించారు. ఆమె బంధువులను గుర్తించి, వారితో మాట్లాడేందుకు ప్రయత్నించారు. అయితే, ఆ వృద్ధురాలి బాధ్యత తీసుకునేందుకు బంధువులెవరూ ముందుకు రాలేదు (స్పందించలేదు).?ఈ వయసులో ఆమెను అలా వదిలేయడం సరికాదని భావించిన ఎస్ఐ, తక్షణమే స్పందించారు. సిద్దిపేటలో గల లార్డ్ షెల్టర్ హోమ్ (వృద్ధాశ్రమం) నిర్వాహకులతో ఫోన్‌లో మాట్లాడి, ఆమె పరిస్థితిని వివరించారు. వారి అంగీకారంతో, ప్రత్యేక వాహనంలో ఆ వృద్ధురాలిని సిద్దిపేటలోని సదరు షెల్టర్ హోమ్‌కు తరలించి, సురక్షితంగా చేర్పించడం జరిగింది. నిరాశ్రయురాలైన వృద్ధురాలికి తక్షణమే ఆశ్రయం కల్పించి, తమ కర్తవ్యంతో పాటు మానవత్వాన్ని చాటుకున్న కొమురవెల్లి ఎస్ఐ ని పలువురు స్థానికులు అభినందించారు.

# "చరిత్రను మార్చే శక్తి - ఆలోచనల్లోనే ఉంది."

**మేకార్తి దినపత్రిక నవంబర్ 10 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**



మన సమాజంలో ఒక పెద్ద భ్రమ ఉంది. మార్పు అంటే ఎప్పుడూ ఎవరో నాయకుడు వచ్చి చేస్తాడని! కానీ నిజమైన మార్పు మొదలయ్యేది మన ఆలోచనల్లోనే.మానవుడు ఆలోచన చేయకపోతే, జీవించడమే వృథా. ఎందుకంటే ఆలోచనలు మానవుణ్ణి మలుస్తాయి. మారిన ఆలోచనలు చరిత్రను మార్చుతాయి. మారిన చరిత్ర సమాజాన్నీ మారుస్తుంది.మాన్యవర్ కాన్షీరాం చెప్పినట్లుగా : "ఆలోచనలు ఎప్పటికప్పుడు దృఢంగా చేయకపోతే అవి చనిపోతాయి. ఆలోచనలు చనిపోతే చరిత్ర మరణిస్తుంది. చరిత్ర మరణిస్తే సమాజం కూడా తిరిగి నశిస్తుంది." ఇది కేవలం మాట కాదు, ఒక విప్లవ దిశానిర్దేశం. మన ఆలోచనలే మన శక్తి, మన చైతన్యం, మన భవిష్యత్తు.

# అందెశ్రీ అమర్ రహే

**మేకార్తి దినపత్రిక నవంబర్ 10 ప్రతినిధి**



జయ జయహే తెలంగాణ రాష్ట్ర గీతం మూగబోయింది ఎవరెస్ట్ శిఖరం లాంటి మనిషి నేలకొరిగాడు పరిచయం అంత ఎక్కువ లేకపోయినా గతంలో ఆయన గురించి విన్నా నేను ఆయన ఒకే వేదిక పంచుకున్న తరువాత తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తు కోసం ఆయన తపించిన విధానం నన్ను చాలా ఆలోచనలో పడేసింది. అరే ఈ సారు పెద్ద సిపాయే ఉన్నడు గధా అంటూ నా గురించి మౌనశ్రీ మల్లిక్ తో ఆయన మాట్లాడిన ఆ సరధా మాటలు గుర్తుస్తే చాలా బాదనిపిస్తుంది రవీంద్ర భారతీ హైదరాబాద్ లో అందెశ్రీ సుద్దాల అశోక్ తేజ దాస్యం సేనాదిపతి బైస దేవదాసుమౌన శ్రీ మల్లిక్ నేనూ ఒకే వేదిక మీద చలన కాంక్ష" పుస్తక ఆవిష్కరణ సభను రక్తి కట్టించిన విధానం జీవితంలో మరువలేనిది. అందెశ్రీ లాంటి మేధావులే కధా తెలంగాణ రాష్ట్ర దిశానిర్దేశం చేసి భవిషత్తు తరాలకోసం బంగారు బాటలు వేసింది. అందేశ్రీ అంటే ఒక ఆవేశం ఒక నిప్పుల కెరటం తెలంగాణ ఉద్యమానికి తన మాటలతో పాటలతో సానపెట్టి యువతలో ఉడుకు రక్తం పరుగులెత్తించిన ఉగ్ర నరసింహం.స్వార్థం లేని పోరాటం రాజీ లేని మాటతీరు మేధావులందరినీ ఏకం చేసి ఒకే రేవు పై నిలబెట్టిన నిప్పుల వాగు ఆయన.ఎహే జ్వరం నన్నేం జేత్తది వయా మనది ఉక్కు శరీరం అని సరధాగా మాట్లాడే అందెశ్రీ 4రోజుల జ్వరం తో పీడనకు గురై ఒక్కసారిగా కుప్పకూలిపోయి ప్రాణం వదిలారంటే నాకు నమ్మబుద్దికాలేదు.కానీ ఇప్పుడు నమ్మకతప్పదు.అందె ఇక లేరు అన్నది నిజం ఎందరో సాహిత్య అభిమానులను సంపాదించుకున్న ఆయన సాహిత్య ప్రపంచంలో ఒక దృవతారగా నిలిచిపోతారు నేడు తెలంగాణ రాష్ట్ర మంతా తప్పనిసరిగా పాడుకునే జయ జయహే తెలంగాణ జనని జయకేతనం రాష్ట్ర గీతం తెలంగాణ రాష్ట్ర ప్రజల గుండెల్లో నిలిచిపోయేలా చేసిన అందెశ్రీ అమర్ రహే అందెశ్రీ అకాల మృతికి చింతిస్తూ శ్రద్దాంజలీ ఘటిస్తున్నాను

# గుడుంబా తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

**మేకార్తి దినపత్రిక నవంబర్ 10 ముస్తాబాద్**



ముస్తాబాద్ మండలంలోని వివిధ గ్రామాల్లో దాడులు నిర్వహించిన ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ .కొంత మంది వ్యక్తులు గుడుంబా తరలిస్తున్నారన్న సమాచారం మేరకు రూట్ వాచ్ నిర్వహించి, ఒక ద్విచక్ర వాహనాన్ని పట్టుకోవడం జరిగిందన్నారు .దాన్లో తరలిస్తున్న ఐదు లీటర్ల నాటుసారాను , ద్విచక్ర వాహనంను సీజ్ చేసి వ్యక్తి పై కేసు నమోదు చేశామని ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ తెలిపారు.ఈ దాడులలో సిబ్బంది రాజు ,రాజేందర్, మల్లేష్, కిషోర్, లలిత, భవాని, వర్మ పాల్గొన్నారు.

# సిద్దిపేట సమీపంలో రోడ్డు ప్రమాదం

## ఒకరి మృతి, ఇద్దరికీ తీవ్ర గాయాలు

మేకార్తి దినపత్రిక నవంబర్ సిద్దిపేట
మండల రిపోర్టర్ రంజిత్ కుమార్



సిద్దిపేట రూరల్ : చేర్యాల నుండి సిద్దిపేట వైపు వస్తుండగా లేని నగర్ గ్రామం సమీపంలో దారుణ రోడ్డు ప్రమాదం జరిగింది. లారీ బైక్ ఢీకొనడంతో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా, ఇద్దరికీ తీవ్ర గాయాలు అయ్యాయి.

ఎర్రోళ్ల నర్సింలు (రమేష్) ఫోటోగ్రాఫర్ సిద్దిపేట కు చెందిన ఫోటోగ్రాఫర్‌గా పనిచేస్తున్నట్లు సమాచారం. ప్రమాదంలో ఆయన భార్య మృతిచెందిందని తెలిసింది. గాయపడిన వారిని సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి కారణం లారీ వేగం అని స్థానికులు చెబుతున్నారు. పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# రఘుడు ఎల్లమ్మ మూలమలుపు వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

### ద్విచక్ర వాహన అదుపుతప్పి ఒకరు అక్కడికక్కడే మృతి.. ఒకరు తీవ్ర గాయాలు కాగా ఆసుపత్రికి తరలింపు

మేకార్తి దినపత్రిక నవంబర్ 10 సిరిసిల్ల ప్రతినిధి



అతివేగంతో వాహనంపై వస్తున్న ఇద్దరిలో ఒకరు మృతి ఒకరికి గాయాలు ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు..పూర్తి వివరాలు తెలియాల్సింది..

# ఘనంగా చత్రపతి శివాజీ విగ్రహ ప్రతిష్ఠ



మేకార్తి దినపత్రిక నవంబర్ 10 ప్రతినిధి
రాజన్న సిరిసిల్ల జిల్లా గంభరావుపేట మండలంలోని పొన్నాలపల్లి గ్రామం లో సోమవారం రోజున చత్రపతి శివాజీ హిందూ సేన విగ్రహ ప్రతిష్ట అధ్యక్షుడు పొన్నాల చంటి ,యూత్ సభ్యుల ఆధ్వర్యంలో చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో,మహేష్, నవీన్,మధు ,నరేష్ ,గ్యాద దేవరాజు, అజయ్,తిరుపతి, పరశురాములు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

# పదవ ఎగ్జామ్ ఫీజు చెక్కును జిల్లా కలెక్టర్ కు అందజేసిన బిజెపి జిల్లా నాయకుడు

మేకార్తి దినపత్రిక నవంబర్ 10 ప్రతినిధి



కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ఫీజు పూర్తిగా తానే కడతానని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రివర్యులు, కరీంనగర్ పార్లమెంటు సభ్యులు శ్రీ బండి సంజయ్ కుమార్ ఇటీవల ప్రకటించగా, నేడు వారి వేతనం నుంచి పంపించిన చెక్కును రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కి అందజేసిన బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి వారి వెంట జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతి రెడ్డి మరియు జిల్లా ఉపాధ్యక్షుడు శీలం రాజు ఉన్నారు.

# సిద్దిపేట ట్రాఫిక్ పోలీసుల వాహన తనిఖీలలో మద్యం సేవించి వాహనాలు నడిపిన 15 మందికి 1,51,000/- రూపాయల జరిమానాలి

మేకార్తి దినపత్రిక నవంబర్ 10
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.




సిద్దిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం సిద్దిపేట పట్టణంలో నర్సాపూర్ చౌరస్తా, ఎంపీడీవో ఆఫీస్ చౌరస్తా, చౌరస్తాలలో మరియు రాజీవ్ రహదారిపై వాహనాలు తనిఖీ చేయగా, 15 మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా సిద్దిపేట 1%ర్% అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కుమారి వి. తరణి, ముందు హాజరుపరచగా విచారణ చేసి 15 మందికి 1,51,500/- రూపాయల జరిమాన,.ఈ సందర్భంగా సిద్దిపేట ట్రాఫిక్ సిఐ కె. ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవదని, మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

# రాజ్యాంగ హక్కుల సాధన, రాజ్యాంగ రక్షణకై ఛలో ఢిల్లీ!

## పప్పుల గంగాధర్ ఎల్కతుర్తి మండల అధ్యక్షులు

మేకార్తి దినపత్రిక నవంబర్ 10



జాతీయ మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆధ్వర్యంలో నవంబర్ 26న ఢిల్లీ అంతర్ మంతర్ వద్ద జరిగే రాజ్యాంగ హక్కుల సాధన సభ కోసం "ఛలో ఢిల్లీ" కార్యక్రమ కరపత్ర ఆవిష్కరణ ఈరోజు ఎల్కతుర్తి పట్టణంలో మండల బాధ్యులతో నిర్వహించిన మీడియా సమావేశంలో ఛలో ఢిల్లీ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించడం జరిగింది, ఈ సందర్భంగా జాతీయ మాల మహానాడు హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆరె కిశోర్ ముఖ్య అతిథి గా హాజరై మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన దినం నవంబర్ 26 రోజే ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద రాజ్యాంగ హక్కుల సాధన సభ జరపడం జరుగుతుందని, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు ఈ దేశానిలో పౌరులకు హక్కులు, మరియు వారి ఓటు హక్కుతోనే ప్రజాస్వామ్యాన్ని ఏర్పరచుకునే అవకాశాన్ని, ఈ దేశానికి సుస్థిర మహోత్తర రాజ్యాంగాన్ని అందిస్తే రాజ్యాంగం అమల్లోకి వచ్చి 77 సంవత్సరాలైనా పాలకులు రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీసే విధంగా దళితులపై దాడులు, వారి హక్కుల భంగన కల్పిస్తూ పాల్పడుతున్నారు, ఉదాహరణకి సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ గావాయ్ గారిపై సుప్రీం కోర్ట్ లోనే మతోన్మాద లాయర్ షూ విసరడం ఒక దేశ అత్యున్నత పదవిలో ఉన్న దళితునికే ఈ పరిస్థితి ఉంటే ఇక దేశంలో ఉన్న సామాన్య దళితుల పరిస్థితి ఏమిటో అర్థం చేసుకోవాలన్నారు, అదేవిధంగా మాల జాతికి ఏ సమస్య వచ్చినా వర్గీకరణకు వ్యతిరేకంగా దళితుల ఐక్యత కోసం జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ గారు భద్రాచలం నుంచి హైదరాబాద్ వరకు చారిత్రాత్మకంగా సుమారు 1200 కిలోమీటర్ల మహా పాదయాత్ర చేసి ముగింపు రోజు 10 లక్షల మందితో మహాసభ జరిపి ఈ రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర ఒత్తిడి తేవడం జరిగింది,

# పదవి విరమణ ప్రజాసేవకే అంకితం

### – ప్రధానోపాధ్యాయుడు మాదం శంకరయ్య


మేకార్తి దినపత్రిక నవంబర్ 10



వనపర్తి పట్టణానికి చెందిన సీనియర్ ఉపాధ్యాయులు చందాపూర్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు మద%శ్రీ% శంకరయ్య పదవి విరమణ కార్యక్రమాన్ని వనపర్తి పట్టణ కేంద్రంలో ఎంబి గార్డెన్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తోటి ఉపాధ్యాయులు, యూనియన్ నాయకులు, తోగుటవీర క్షత్రియ సేవా సంఘం నాయకులు తదితరులు పాల్గొని శంకరయ్య దంపతులను శాలువా, పూలమాలలతో ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాలపల ఈశ్వరయ్య,గుంపు రాజు, మదం చౌడయ్య, భాస్కర్, కర్రెన్న బలపరి వెంకటేష్,%ఖఔజీ% జర్నలిస్ట్ యూనియన్ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ బలపాలా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జనని ఫౌండేషన్ ఆధ్వర్యంలో అక్షరాస్యత దినోత్సవం.

మేకార్తి దినపత్రిక నవంబర్ 10




జననీ ఫౌండేషన్ అధ్వర్యం లో "జాతీయ అక్షరాస్యత దినోత్సవ" కార్యక్రమం,నవంబర్ 11%ష్ట్ర% మంగళవారము నాడు "జాతీయ అక్షరాస్యత ధినోత్సవ" కార్యక్రమాన్ని ఉదయం 11 గంటలకు కొల్లూరు %వీరాూ% నంధు నిర్వహించడం జరుగుతుంది ఇట్టి కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు హనుమంత్ రావు పాటిల్ మరియు సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ క్రాంతి పాటిల్ మరియూ %వీజూా% శ్రీనివాస్ ముఖ్య అతిధులుగా విచ్చేయుచున్నారు కావున ఇట్టి కార్యక్రమానికీ గ్రామ పెద్దలు,నాయకులు,ఉపాధ్యాయులు,విద్యావంతులు, ఉద్యోగులు మరియు యువకులు,సంఘ సంస్కర్తలు,పత్రికా మిత్రులు, విద్యార్థులు పాల్గొనవలసిందిగా కోరుచున్నాము.

# బరితెగించిన కాపర్ కేటుగాళ్లు.

- రైతుల పాలిట శాపంగా మారిన దొంగలు
- పొలాల్లో ట్రాన్స్ ఫార్మర్లకు భద్రత కరువు
- ఉమ్మడి మండలంలో 2 నెలలో 8 ట్రాన్స్ ఫార్మర్ల చోరీ.

మేకార్తి దినపత్రిక నవంబర్ 10



ఒక్కొక్క వారం ఒక్కొక్క శివారులో కన్నేశారా చోరీ చేయాల్సిందే. కటిక చీకట్లలోనూ కాపర్ కొట్టేయాల్సిందే ప్రాణాంతకమని తెలిసినా విద్యుత్ వైర్లతో సయ్యాట లాడతారు. అర్ధరాత్రి మొదలు కోడి కూసేలోపు గప్ చుప్ ఎత్తుకుపోతారు.లక్షలకు లక్షలు పోసి పంట బాగుకు కొన్న రైతులు తా లేదు. విద్యుత్ శాఖ అధికారులు కేసుల నమోదుకే ! తప్ప చోరీలకు కట్టడికి చేయడానికి లో ఒక్కొక్క వారం ఒక్కొక్క శివారులో కన్నేశారా చోరీ చేయాల్సిందే. కటిక చీకట్లలోనూ కాపర్ కొట్టేయాల్సిందే ప్రాణాంతకమని తెలిసినా విద్యుత్ వైర్లతో సయ్యాట లాడతారు. అర్ధరాత్రి మొదలు కోడి కూసేలోపు గప్ చుప్ ఎత్తుకుపోతారు. ఘోల్లుమంటున్నా సంబంధిత శాఖలో చలనం పూనుకోవట్లేదు. ఉమ్మడి మండలంలో ట్రాన్స్ఫార్మర్ల ధ్వంసం చోరీ నెలలో రెండవసారి కావడం రైతులకు భయభ్రాంతులకు గురిచేస్తుంది. భయమెరుగని చోరులు ఉమ్మడి డోంగ్లి, మద్నూర్మండలంలో జరుగుతోన్న వరుస ట్రాన్స్ ఫార్మర్ల చోరీలతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.2 నెల వ్యవధిలో సుమారు 8 విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు చోరీకి గురవగా ఒక్కో ట్రాన్స్ఫార్మర్ నుంచి సుమారు 20 కేజీల కాపర్ వైర్ల దొంగిలిస్తారని స్థానికులు తెలిపారు.

# జర్నలిస్టులు ఐక్యంగా ఉండి హక్కుల సాధన కోసం పోరాడాలి

### టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్ష , ప్రధాన కార్యదర్శి అబ్దుల్ రహమాన్ , ఎస్ సంపత్ కుమార్

మేకార్తి దినపత్రిక నవంబర్ 10



కెరమేరి : జర్నలిస్టులో ఐక్యంగా ఉండి హక్కుల సాధన కోసం పోరాడాలని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్ష , ప్రధాన కార్యదర్శి అబ్దుల్ రహమాన్ , ఎస్ సంపత్ కుమార్ అన్నారు. ఆదివారం కెరమేరిలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోనే అతిపెద్ద సంఘ ఇండియన్ జర్నలిస్టు యూనియన్ కు అనుబంధంగా ఉంటూ తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జర్నలిస్టుల సభ్యత్వం కలిగిన యూనియన్ గా టియూడబ్ల్యూజే గుర్తింపు పొందిందని అన్నారు.

కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో ప్రతి జర్నలిస్టుకు ఇంటి స్థలాలు, అక్రిడేషన్ కార్డులు మంజూరు చేసే విధంగా కృషి చేస్తామని అన్నారు. జర్నలిస్టులకు అనారోగ్య, ఇతర ఎలాంటి సమస్యలు ఎదురైనా యూనియన్ అండగా ఉంటుందని గుర్తు చేశారు. జర్నలిస్టులు అవినీతికి తావు లేకుండా విలువలతో కూడిన జర్నలిజం వైపు అడుగులు వేయాలని సూచించారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తూ సమాజ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన అతిథులను జర్నలిస్టులు శాలువాలతో ఘనంగా సత్కరించారు.

# ఇదేనా మేడారం అభివృద్ధి,,,?!!

- లక్షలాది మంది భక్తులవస్తుండె
- పనుల పేరుతొ ఎడారి మార్చె,,
- వేయి కోట్లనె తీరా 100 కోట్లకొచ్చెటట్లుంది,,
- జూబ్లీహిల్స్ మీదున్న శ్రద్ధమేడారం పైన ఏది,,?

మేకార్తి దినపత్రిక నవంబర్ 10



ఇదేనా మేడారం అభివృద్ధి? అని భక్తులు అడిగే దాకవచ్చింది ,అని బి ఆర్ ఎస్ ములుగు ఇంచార్జ్ బడెనాగజ్యోతి ఆరోపించారు, మండలంలోని మేడారాన్ని ఆదివారం సందర్శించారు, పనులుచేపట్టెందుకు సామాగ్రిని ఊడదీసి కిందవేసి ఎడారిగా చేశారని ధ్వజమెత్తారు, రోడ్లువెడల్పని చెట్లునరికేసె పంటపొలాల్లో గుంటపోయె అన్నారు. కాయకష్టంచేసిన రైతులపంటలు కొల్లగొట్టారని జ్యోతి అన్నారు, ఆ రోజురెవంతరెడ్డి వేయ్యికోట్లు ఇస్తాను తగ్గేదె లేదన్నారు, బూటకపుమాటలు చెప్పిభక్తులను, మహిళలను నమ్మించాడన్నారు, ఇప్పుడేమె వందకోట్లకే వచ్చేవిధంగా పనులు ఉండటం గమనార్హంగా ఉఅదని ఎద్దేవాచేశారు,

# చిన్నారి వైష్ణవిని ఆశీర్వదించిన చల్లా

మేకార్తి దినపత్రిక నవంబర్ 10



సంగెం మండలం నార్లవాయి గ్రామం చల్లా నాగమణి – నాగరాజు దంపతుల కుమార్తె వైష్ణవి నూతన వస్త్ర,పుష్పాలకరణ వేడుకలో పాల్గొని చిన్నారి వైష్ణవిని ఆశీర్వదించిన పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన బిడ్డ ఎక్సైజ్ సీఐ జయశ్రీ కి అండగా ఉంటాం

**– గిరిజనసంఘం రాష్ట్ర నాయకులు లావుడ్యా సత్యనారాయణ నాయక్**



**మేకార్తి దినపత్రిక నవంబర్ 10**
ఎంతో కష్టపడి కొలువు సాధించుకున్న అధికారి ఆమె మొదటి నుండి ఎవరికి భయపడని ముక్కుసూటి మానవత్వం కలిగిన ఎక్సైజ్ శాఖ సిఐగా పనిచేస్తున్న జయశ్రీ పై వస్తున్న ఆరోపణలు అవాస్తమని కావాలని కక్ష సాధింపు చర్యకు కొంతమంది కుట్ర పందుతున్నారని సిఐ జయశ్రీ కి గిరిజన సంఘం అండగా ఉంటుందని న్యాయ పోరాటానికి సిద్ధమవుతున్నామని గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు లావుడ్యా సత్యనారాయణ నాయక్ డిమాండ్ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మొదటి నుంచి ఆమె రాజీలేని ఉద్యోగం చేస్తుందని కావాలని కొందరు ఆమెపై కక్ష్య పెంచుకొని కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన ఆరోపించారు ఆ శాఖలో ఎక్సైజ్ అసోసియేషన్ ఎన్నికల కాలపర్మతి ముగిసిపోయింది తిరిగి ఆ యూనియన్ లో అధిపత్యం చెలాయించేందుకు యూనియన్ రాష్ట్రస్థాయి జిల్లా స్థాయి బాధ్యులైన రాజిరెడ్డి కరీం లు చేస్తున్న ఆసత్య ప్రచారమని ఈ సంఘటనను గిరిజన బిడ్డలమైన మనమందరం సంఘటితంగా తిప్పి కొట్టాలని సిఐ జయశ్రీకి అండగా ఉండాలని పిలుపునిచ్చారు సిఐగా పనిచేస్తున్న జయశ్రీ విధుల పట్ల ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నదని గ్రామాల్లో మద్యపానం నియంత్రణకు ఎంతో కృషి చేసిందని ప్రభుత్వ ఆదేశాలను అనుసరిస్తూ ప్రభుత్వానికి ప్రభుత్వానికి మద్య విక్రయాల ద్వారా ఆదాయాన్ని భద్రాద్రి జిల్లాలోని మొదటి స్థానంలో ఉంచారని తెలిపారు అయితే ఇటీవల ఎక్సైజ్ శాఖలో పనిచేస్తున్న ఓ మహిళా కానిస్టేబుల్ ను సిఐ వేధిస్తుందని చెప్పటం హాస్యస్పందనంగా ఉందని అన్నారు అదే శాఖలో 8 సంవత్సరాల నుంచి మూడు మహిళ కానిస్టేబుల్ పనిచేస్తున్న రవి చేస్తున్నారని అయితే ఆరోపించిన మహిళ కానిస్టేబుల్ రెండేళ్ల నుంచి ఆ శాఖలో పనిచేస్తూ దాని తెలిపారు అదే శాఖలో పనిచేస్తున్న మిగతా సిబ్బంది సీఐ జయశ్రీ ఎంతో మర్యాదపూర్వకంగా మాట్లాడుతూ నీ బద్ధతకు నిలువుట దంగా ఉన్నారని అన్నారు అలాంటి సీఐ మహిళా కానిస్టేబుల్ ని సంబంధిత వేధించటం వంటి ఆరోపణలో నిజం లేదని స్పష్టం చేశారు సీఐ మొదటి నుండి ఆ శాఖలో సంబంధిత ఉన్నంత అధికారుల మాట శిరసా వహించటమే సిఐ చేస్తున్న నేరమా అని ప్రశ్నించారు సిఐపై కావాలని యూనియన్ పెద్దలు కక్ష సాధింపుతో ఆ శాఖలో ఉన్న కిందిస్థాయి సిబ్బందితో చేతులు కలిపి కావాలనే ఇలాంటి ఆరోపణలకు ఆజ్యం పోషిస్తున్నారని అన్నారు యూనియన్ లలోని కొందరు పెద్దలు ఆటలు సాగవని ఎలాగైనా ఆ శాఖ నుండి సి ఐ ను తప్పించాలని గట్టి ప్రయత్నాలు చేస్తున్నారని అలాంటి వారికి గిరిజన సంఘం నుండి గుణపాఠం తప్పదని హెచ్చరించారు ఒక వేళ మహిళా కానిస్టేబుల్ నిద్ర మాత్రలు మింగి ఆత్మహత్య ప్రయత్నానికి పాల్పడిన ఆ మహిళ కానిస్టేబుల్ ఎక్కడ చికిత్స పొందినది అనేది ఎవరికి తెలియకుండా ఉంచుట ముందుగానే అనుకున్న పథకం ప్రకారం కొందరి పెద్దల ప్రాబ్లంతో చేసినట్టు ఆరోపించారు యూనియన్ అధిపత్యం కొనసాగదనే అందుకు అడ్డుగా ఉన్న అధికారిని తొలగించాలని చూస్తున్న సిఐపై వస్తున్న అసత్య ప్రచారని తిప్పి కొట్టేందుకు గిరిజన సంఘాలు సిద్ధమవుతున్నారని అన్నారు దీన్ని పట్టి చూస్తే వీధుల్లో అంకిత భావాన్ని కలిగిన గిరిజన మహిళా సీఐ జయశ్రీ పై కావాలనే కక్ష కట్టినట్టు కనబడుతుంది అని ఆరోపించారు సిఐ జయశ్రీ ని ఆబాసపాలు చేయటానికి అసత్య ప్రచారాలు చేస్తూ ఆజ్యం పోస్తున్న తెర ఎనుక సిద్ధ వాస్తులు ఎవరో త్వరలో బయటపడుతుందని ఏది ఏమైనా సీఐగా అని చేస్తున్న గిరిజన బిడ్డ జయశ్రీ కి గిరిజన సంఘాలు సంఘటితంగా ఒకటై గిరిజన సిఐ కి న్యాయం జరిగే అంతవరకు ప్రత్యేక ఉద్యమానికి సిద్ధమవుతున్నామని లావుడ్యా సత్యనారాయణ నాయక్ హెచ్చరించారు.

# విద్యా దానం మహాదానం, దేశభక్తి ఆలాయాలే శ్రీ సరస్వతీ శిశు మందిరాలు.





**– పదిమంది విద్యార్థుల విద్యా బాధ్యతలను తీసుకున్న విద్యా సంస్కర్త తాటిపల్లి శంకర్ బాబు.**

**మేకార్తి దినపత్రిక నవంబర్ 10**
చదవాలిరా ఎన్ని ఆటంకాలు వచ్చినా చదువు లేకపోతే బ్రతుకు పెద్ద సున్నరా అని దిశా నిర్దేశం చేసిన మన విద్యా సంస్కర్తల స్ఫూర్తిని ప్రతీ విద్యార్థినీ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు గ్రహించాలని, శ్రీ సరస్వతి శిశు మందిర్ కమిటీ అధ్యక్షులు, విద్యా సంస్కర్త తాటిపల్లి శంకర్ బాబు సూచించారు. శనివారం కొత్తగూడెం పట్టణం, కూలీలైన్ శ్రీ సరస్వతి శిశు మందిర్ లో జరిగిన విద్యార్థుల, తల్లిదండ్రుల, పాఠశాల కమిటీ, పుర ప్రముఖుల కమిటీ, కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. శ్రీ సరస్వతి శిశు మందిరాలు దేశవ్యాప్తంగా ఎంతోమంది విద్యార్థుల భవితవ్యానికి, దేశభక్తికి నిలయంగా నిలిచాయని ఆయన పేర్కొన్నారు. శిశు మందిరాలలో ప్రాంతీయ భాష, దేశ భాష తోపాటు సదాచారం, సంస్కృత విద్యలతో ఇంగ్లీష్ మీడియం పాఠశాలలు దేశ సంస్కృతి సాంప్రదాయాలకు నిలయాలయ్యాయని ఆయన అభివర్ణించారు. ఈ పాఠశాలలో చదివే విద్యార్థులకు తల్లిదండ్రులన్నా దైవ సన్నిధులురా!! అనే దృక్పథం, దేశభక్తి, శిశు తరగతుల నుండి అలవడుతాయన్నారు. పాఠశాలలో చదివే పదిమంది పేద విద్యార్థులకు ఆయన పాఠశాల ఫీజును స్కాలర్షిప్ గా ప్రకటించారు. పాఠశాలకు అవసరమైన, విద్యార్థులు కూర్చునే బల్లలను, టెలివిజన్ ను బహుకరించారు. దేశభక్తి ధ్యేయంగా సాగుతున్న శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు విద్యాసంస్కర్తలు స్కాలర్షిప్లు ఇచ్చుటకు ముందుకు రావాలని, విద్యాదానం మహాదానమని ఆయన పిలుపునిచ్చారు. పాఠశాలల అభివృద్ధికి విద్యాసంస్కర్తలు దోహదపడాలని ఆయన పిలుపునిచ్చారు. శిశు మందిరాల కమిటీలో సాగుతున్న ప్రతీ విద్యా సంస్కర్త పాఠశాలకు ఏదో ఒక రూపేనా సహకరించి అభివృద్ధికి దోహదపడాలని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. నాకు దేశం ఏమిస్తుంది ? నాకు ఎవరు ఏమిస్తారు ? అనే విషయాన్ని మనసు నుండి తీసివేసి, నేను దేశానికి ఏమి చేయగలను ? నేను పాఠశాలకు ఏ మేరకు సహాయ సహకారాలు అందించగలను ? అనే విషయంపై ప్రతి ఒక్క విద్యా సంస్కర్త, కమిటీ సభ్యులు, సమితి సభ్యులు, హితకారిణి సమాజం దృష్టి సారించి దేశభక్తి, భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను తల్లిదండ్రుల, కుటుంబ గౌరవ మర్యాదలు అలవరిచే శిశుమందిరాలకు సహాయ సహకారాలను అందించాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కోశాధికారి ఆర్.ఎస్. రామానుజమ్ మాట్లాడుతూ పాఠశాల ప్రభుత్వ గుర్తింపు అనుమతులతో రాష్ట్ర ప్రభుత్వ విద్యా విషయ సూచనల ప్రకారం 1994 నుండి కొత్తగూడెం కూలీ లైన్ లో శ్రీ సరస్వతీ శిశుమందిర్ దినదినాభివృద్ధి చెందుతూ వర్ధిల్లుతుందని అన్నారు. శ్రీ సరస్వతీ విద్యా పీఠం అనుబంధంగా నడిచే శ్రీ సరస్వతీ శిశు మందిరాల ఆచార్యులకు విద్యా పీఠం ప్రత్యేక శిక్షణను అందిస్తూ, దేశ భక్తిని పెంపొందించే దిశగా పాఠశాలను నిర్వహిస్తుందని అన్నారు. శ్రీ సరస్వతీ శిశుమందిర్ కమిటీలోని సభ్యులైన అందరు విద్యా సంస్కర్తలు సహాయ సహకారాలు అందిస్తే పాఠశాల అభివృద్ధి ఇంకా ముందంజలో ఉంటుందని వారు హితవు పలికారు. పాఠశాల ప్రబంధకారిణి కార్యదర్శి గుర్రం వెంకటరెడ్డి మాట్లాడుతూ శ్రీ సరస్వతీ శిశు మందిరాలు విలువలతో కూడిన సదాచారం, ఆధ్యాత్మిక, సాంకేతిక, వైజ్ఞానిక విద్యను అందించుటలో కార్యదీక్షతో సాగుతున్నాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల కమిటీ సభ్యులు, సమితి సభ్యులు, ఆచార్యులు, శ్రీ సరస్వతీ శిశుమందిర్ అధ్యక్షులు, విద్యా సంస్కర్త తాటిపల్లి శంకర్ బాబు దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సమితీ అధ్యక్షులు పిల్లి రాజేశ్వరరావు ప్రబంధకారిణి, సభ్యులు మోడెమ్ మోహన్ రావు, ప్రధానాచార్య జి. స్రవంతి, గణిత శాస్త్ర విభాగ ఆచార్య రజిని, ఇంగ్లీష్ విభాగ ఆచార్య కల్పన, సైన్స్ విభాగ ఆచార్య కల్పన, సామాజిక శాస్త్రం ఆచార్యులు సాహిత్య, కిండర్ గార్డెన్ విభాగ ఆచార్యులు పద్మ, నర్సరీ విభాగ ఆచార్యులు ఆఫ్రిన్ లు పాల్గొన్నారు.

# నాగుపల్లి గౌడ సంఘం ఆధ్వర్యంలో వన సమారాధన




**మేకార్తి దినపత్రిక నవంబర్ 10**
నాగుపల్లి గౌడ సంఘం ఆధ్వర్యంలో కార్తీక మాస వన సమారాధన కార్యక్రమం ఆనందోత్సాహాలతో నిర్వహించారు ఆహ్లాదకరమైన ప్రకృతి వాతావరణంలో సంఘ సభ్యులు కుటుంబ సమేతంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు వన సమారాధనలో సభ్యులు వివిధ ఆటపాటలు సాంస్కృతిక కార్యక్రమాలతో రోజంతా ఉత్సాహంగా గడిపారు. ఈ సందర్భంగా దమ్మపేట ఆంధ్రప్రభ రిపోర్టర్ యార్లగడ్డ ఈశ్వరరావు ను గౌడ సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ కార్తీకమాసం ఆధ్యాత్మిక పరంగా ఎంతో ప్రాధాన్యత గలదని, వన సమారాధన వంటి కార్యక్రమాలు సామాజిక ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. సంఘ ఐక్యత, స్నేహభావం, సేవాస్ఫూర్తిని పెంపొందించుకునే అవకాశం ఇలాంటి వేడుకలతో కలుగుతుందని తెలిపారు. అనంతరం దమ్మపేట మండల గౌడ సంఘం గౌరవ అధ్యక్షులు కందిమల్ల లక్ష్మీనారాయణ, ఆధ్వర్యంలో నూతనగ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కందిమల్ల సర్వేశ్వరరావు, ఉపాధ్యక్షులు యార్లగడ్డ బాబు, కార్యదర్శి బొల్లికొండ ప్రభాకర్, కందుల సుబ్బారావు, పెద్ద గౌండ్ల నరసింహారావు, వంగాల నాగేశ్వరరావు, చిలుకబత్తుల సత్యనారాయణ, ఎన్నికయ్యారు కార్యక్రమంలో, కందిమల్ల కృష్ణారావు, చింతలపాటి వెంకటేశ్వరావు, కాసాని నాగప్రసాద్, యార్లగడ్డ ఈశ్వరరావు, కందిమల్ల వాసు, పానుగంటి రామారావు, నాయుడు బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

# దమ్మపేటలో పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆహ్లాదకర వాతావరణంలో వన సమారాధన



**మేకార్తి దినపత్రిక నవంబర్ 10**
దమ్మపేట పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కార్తీక మాస వన సమారాధన కార్యక్రమం ఆనందోత్సాహాలతో నిర్వహించారు ఆహ్లాదకరమైన ప్రకృతి వాతావరణంలో సంఘ సభ్యులు కుటుంబ సమేతంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. వన సమారాధనలో భక్తి భావంతో వాసవి మాత కు ప్రత్యేక పూజలు నిర్వహించి, భజనలు, శివకేశవ నామస్మరణతో ఆధ్యాత్మికతను చాటారు. అనంతరం సభ్యులు వివిధ ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలతో రోజంతా ఉత్సాహంగా గడిపారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ కార్తీకమాసం ఆధ్యాత్మిక పరంగా ఎంతో ప్రాధాన్యత గలదని, వన సమారాధన వంటి కార్యక్రమాలు సామాజిక ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. సంఘ ఐక్యత, స్నేహభావం, సేవాస్ఫూర్తిని పెంపొందించుకునే అవకాశం ఇలాంటి వేడుకలతో కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దారా ప్రసాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దారా యుగంధర్, పైడి వెంకటేశ్వరావు, దారా మల్లికార్జున రావు, మాడా లక్ష్మి నారాయణ, పైడి సాయి, పోసి, ప్రదీప్, వినోద్, సాయిరాం, సురేష్, సతీష్, రవి, వెంకటేశ్వరావు, యశ్వంత్, తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ గెలుపు ఖాయం అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

**మేకార్తి దినపత్రిక నవంబర్ 10**



రాబోయే మూడు రోజులే ప్రచారానికి అత్యంత కీలకం అని మీడియాతో మాట్లాడుతున్న జారే. ఇంటింటికీ వెళ్లి కాంగ్రెస్ పథకాల గురించి వివరించడంతో పాటు బీఆర్ఎస్ తప్పుడు ప్రచారాన్ని ఎక్కడికక్కడ తిప్పికొట్టగలిగాం. కాంగ్రెస్ విజయంలో మహిళలే కీలకమైనందున వాళ్ల తో ఈ వారం పాటు మమేకమై ప్రచారం నిర్వహించాం. జూబ్లీహిల్స్ లో తప్పకుండా నవీన్ యాదవ్, భారీ మెజార్టీతో గెలుస్తారని ఈ మీడియా ద్వారా తెలియజేస్తున్నాం సీఎం రేవంత్ రెడ్డి, నాకు అప్పచెప్పిన పని విజయవంతంగా పూర్తి చేశానని నా మనసు పూర్తిగా అనుకుంటున్నాను నాతోపాటు భాగస్వాములై ప్రచారం చేసిన నా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులకు ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ.

# వనభోజనాల కార్యక్రమంలో పాల్గొన్న, గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు.




**మేకార్తి దినపత్రిక నవంబర్ 10**
అశ్వరావుపేట మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో జరిగిన వనభోజనాలలో పాల్గొని మున్నూరు కాపు సంఘం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కాపు సభ్యులను ఉద్దేశించి, పసుపులేటి వీరబాబు, మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ కేంద్ర మంత్రి రేణుక చౌదరి, ఆశీస్సులతో మున్నూరు కాపులకు పదవి ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేసుకుంటు రానున్న రోజులలో అన్ని కులాలకు మతాలకు అండగా ఉంటానని. రేవంత్ రెడ్డి, మున్నూరు కాపులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని ప్రతి ఒక్కరు కూడా సమాజంలో కలిసి మెలిసి ఉండాలని కోరారు. అలాగే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంధాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు,ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం నాయకులు పాల్గొన్నారు.

# వనభోజన మహోత్సవ కార్యక్రమాలలో పాల్గొన్న రవికుమార్ యాదవ్

మేకార్తి దినపత్రిక నవంబర్ 10



బి.హెచ్.ఈ.ఎల్ ఓబీసీ కార్యాలయం వద్ద మరియు బీరంగూడ గుట్ట భ్రమరాంబిక మల్లికార్జునస్వామి ఆలయం వద్ద యాదవ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తీకమాస వనభోజన మహోత్సవ కార్యక్రమాలలో పాల్గొన్న బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరం కార్తీకమాస వనభోజన కార్యక్రమం నిర్వహించుకోవడం చాల ఆనందకరమైన విషయం అని అన్నారు, వనభోజనాలు, సమావేశాలు మాత్రమే కాకుండా యాదవ సోదరులు అందరూ కలిసి ఒక కమిటీ నీ ఏర్పాటు చేయాలని కోరారు, ఈ కమిటీ ఆర్థికంగా , సామాజికంగా వెనుకబడిన వారిని గుర్తించి వారి ఆరోగ్యపరమైన, విద్యాపరమైన , మాట సాయం అందించి మనం అందరినీ వృద్ధిలోకి తీసుకురావాలని సూచించారు, నా వంతు సహాయ ,సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని, ఎలాంటి సమస్య ఉన్నా నా దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో బసవరాజ్ యాదవ్, మహేష్ యాదవ్, నగేష్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, నంద గోపాల్, పాములేటి యాదవ్, రాజు యాదవ్, అంజయ్య యాదవ్, వెంకటేష్ యాదవ్ మరియు సంఘ నాయకులు,యాదవ సోదర, సోదరీమణులు పాల్గొన్నారు.


# ఎన్ని ఆటంకాలు వచ్చినా చదవాలి

**- విద్యా దానం మహాదానం, దేశభక్తి ఆలాయాలే శ్రీ సరస్వతీ శిశు మందిరాలు.**

**- పదిమంది విద్యార్థుల విద్యా బాధ్యతలను తీసుకున్న విద్యా సంస్కర్త తాటిపల్లి శంకర్ బాబు.**

మేకార్తి దినపత్రిక నవంబర్ 10

కొత్తగూడెం నవంబర్ 9( ):చదవాలిరా ఎన్ని ఆటంకాలు వచ్చినా చదువు లేకపోతే బ్రతుకు పెద్ద సున్నరా అని దిశా నిర్దేశం చేసిన మన విద్యా సంస్కర్తల స్ఫూర్తిని ప్రతీ విద్యార్థినీ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు గ్రహించాలని, శ్రీ సరస్వతి శిశు మందిర్ కమిటీ అధ్యక్షులు, విద్యా సంస్కర్త తాటిపల్లి శంకర్ బాబు సూచించారు. శనివారం కొత్తగూడెం పట్టణం, కూలీలైన్ శ్రీ సరస్వతి శిశు మందిర్ లో జరిగిన విద్యార్థుల, తల్లిదండ్రుల, పాఠశాల కమిటీ, పుర ప్రముఖుల కమిటీ, కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. శ్రీ సరస్వతి శిశు మందిరాలు దేశవ్యాప్తంగా ఎంతోమంది విద్యార్థుల భవితవ్యానికి, దేశభక్తికి నిలయంగా నిలిచాయని ఆయన పేర్కొన్నారు. శిశు మందిరాలలో ప్రాంతీయ భాష, దేశ భాష తోపాటు సదాచారం, సంస్కృత విద్యలతో ఇంగ్లీష్ మీడియం పాఠశాలలు దేశ సంస్కృతి సాంప్రదాయాలకు నిలయాలయ్యాయని ఆయన అభివర్ణించారు. ఈ పాఠశాలలో చదివే విద్యార్థులకు తల్లిదండ్రులన్నా దైవ సన్నిధులురా!! అనే దృక్పథం, దేశభక్తి, శిశు తరగతుల నుండి అలవడుతాయన్నారు. పాఠశాలలో చదివే పదిమంది పేద విద్యార్థులకు ఆయన పాఠశాల ఫీజును స్కాలర్షిప్ గా ప్రకటించారు. పాఠశాలకు అవసరమైన, విద్యార్థులు కూర్చునే బల్లలను, టెలివిజన్ ను బహుకరించారు. దేశభక్తి ధ్యేయంగా సాగుతున్న శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు విద్యాసంస్కర్తలు స్కాలర్షిప్లు ఇచ్చుటకు ముందుకు రావాలని, విద్యాదానం మహాదానమని ఆయన పిలుపునిచ్చారు. పాఠశాలల అభివృద్ధికి విద్యాసంస్కర్తలు దోహదపడాలని ఆయన పిలుపునిచ్చారు. శిశు మందిరాల కమిటీలో సాగుతున్న ప్రతీ విద్యా సంస్కర్త పాఠశాలకు ఏదో ఒక రూపేనా సహకరించి అభివృద్ధికి దోహదపడాలని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. నాకు దేశం ఏమిస్తుంది ? నాకు



ఎవరు ఏమిస్తారు ? అనే విషయాన్ని మనసు నుండి తీసివేసి, నేను దేశానికి ఏమి చేయగలను ? నేను పాఠశాలకు ఏ మేరకు సహాయ సహకారాలు అందించగలను ? అనే విషయంపై ప్రతి ఒక్క విద్యా సంస్కర్త, కమిటీ సభ్యులు, సమితి సభ్యులు, హితకారిణి సమాజం దృష్టి సారించి దేశభక్తి, భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను తల్లిదండ్రుల, కుటుంబ గౌరవ మర్యాదలు అలవరిచే శిశుమందిరాలకు సహాయ సహకారాలను అందించాలని

# హలో మాల రాజ్యాంగ రక్షణకై - చలో ఢిల్లీ..!

- రాజ్యాంగ హక్కుల సాధన సభ విజయవంతం చేద్దాం..
- జాతీయ మాల మహానాడు మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కన్వీనర్ గుజ్జుక పరుశురాం



మేకార్తి దినపత్రిక నవంబర్ 10

రాజ్యాంగ హక్కుల సాధన కోసం నవంబర్ 26న హలో మాల చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జాతీయ మాల మహానాడు మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కన్వీనర్ గుజ్జుక పరుశురాం అన్నారు. ఆదివారం రోజున మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా పరిధిలోని ఈసిఐఎల్ చౌరస్తాలో గల డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద మాల సంఘం నాయకుల ఆధ్వర్యంలో కరపత్రం ఆవిష్కరణ చెయ్యడం జరిగింది. ముఖ్య అతిథులుగా ఆల్ ఇండియా ఎస్సీ,ఎస్టీ రైట్స్ ప్రొటెక్షన్ సొసైటీ నేతలు సిద్ధార్థ, నాగేశ్వరరావు, మాల సంఘం రాష్ట్ర నేత గౌడ రవికిరణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ పరుశురాం మాట్లాడుతూ జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆదేశాల మేరకు మాలల రాజ్యాంగ హక్కుల సాధన కోసం హలో మాల చలో ఢిల్లీ కార్యక్రమం నవంబర్ 26 న నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలోనీ అన్ని పట్టణాలలో... మండల, గ్రామాలల్లో నివసిస్తున్న మాలలు నవంబర్ 25, 26 తేదీల్లో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహిస్తున్న రాజ్యాంగ హక్కుల సాధన సభ ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం మాల సంఘం పెద్దలు భారత రాజ్యాంగం దళితులకు రక్షణ కవచం అని, దాన్ని కాపాడుకోవాల్సిన అవసరం మనకు ఎంతో ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో దమ్మాయిగూడ పట్టణ మాల మహానాడు సంఘం అధ్యక్షుడు అరిగ నాగరాజు, అర్జికే మాల సంఘం అధ్యక్షుడు యాట రాజు, సలహాదారులు మోతె రాజేంద్ర ప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ కోలాటి రాజు, కోశాధికారి చెన్నయ్య, సభ్యులు వెంకటేశ్వర రావు,యాదగిరి, ప్రభుదాస్, బిక్షపతి, యువ నాయకులు గౌతం తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన బిడ్డ ఎక్సైజ్ సీఐ జయశ్రీ కి అండగా ఉంటాం

**- గిరిజనసంఘం రాష్ట్ర నాయకులు లావుడ్యా సత్యనారాయణ నాయక్**

మేకార్తి దినపత్రిక నవంబర్ 10



కొత్తగూడెం :ఎంతో కష్టపడి కొలువు సాధించుకున్న అధికారి ఆమె మొదటి నుండి ఎవరికి భయపడని ముక్కుసూటి మానవత్వం కలిగిన ఎక్సైజ్ శాఖ సిఐగా పనిచేస్తున్న జయశ్రీ పై వస్తున్న ఆరోపణలు అవాస్తమని కావాలని కక్ష సాధింపు చర్యకు కొంతమంది కుట్ర పండుతున్నారని సిఐ జయశ్రీ కి గిరిజన సంఘం అండగా ఉంటుందని న్యాయ పోరాటానికి సిద్ధమవుతున్నామని గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు లావుడ్యా సత్యనారాయణ నాయక్ డిమాండ్ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మొదటి నుంచి ఆమె రాజీలేని ఉద్యోగం చేస్తుందని కావాలని కొందరు ఆమెపై కక్ష్య పెంచుకొని కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన ఆరోపించారు ఆ శాఖలో ఎక్సైజ్ అసోసియేషన్ ఎన్నికల కాలపరిమితి ముగిసిపోయింది తిరిగి ఆ యూనియన్ లో అధిపత్యం ఛ లాయించేందుకు యూనియన్ రాష్ట్రస్థాయి జిల్లా స్థాయి బాధ్యులైన రాజిరెడ్డి కరీం లు చేస్తున్న ఆసత్య ప్రచారమని ఈ సంఘటనను గిరిజన బిడ్డలమైన మనమందరం సంఘటితంగా తిప్పి కొట్టాలని సిఐ జయశ్రీకి అండగా ఉండాలని పిలుపునిచ్చారు సిఐగా పనిచేస్తున్న జయశ్రీ విధుల పట్ల ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నదని గ్రామాల్లో మద్యపానం నియంత్రణకు ఎంతో కృషి చేసిందని ప్రభుత్వ ఆదేశాలను అనుసరిస్తూ ప్రభుత్వానికి ప్రభుత్వానికి మద్య విక్రయాల ద్వారా ఆదాయాన్ని భద్రాద్రి జిల్లాలోని మొదటి స్థానంలో ఉంచారని తెలిపారు

# భారత విప్లవ ఉద్యమంలో అసువులు బాసిన అమరవీరుల ఆశయలను కొనసాగిద్దాం

మేకార్తి దినపత్రిక నవంబర్ 10

సిపిఎంఎల్ మాస్ లైన్ దమ్మపేట మండల కమిటీ ఆధ్వర్యంలో గురవాయిగూడెం, జమేదార్ బంజర్,గండుగలపల్లి,చిల్లగుంపు, గొర్రెగుట్ట,గ్రామల లో భారత



విప్లవద్యమంలో అమరులైన అమరవీరుల సంస్మరణసభలు నిర్వహించడం జరిగింది పార్టీ పతాకాన్ని మండల, గ్రామాల నాయకులు తాటి సత్యం, తామా రాముడు, కుంజా కాంతారావు, కేసరి వేంకటేష్,బైటి పాపారావు లు ఆవిష్కరించారు ఈ సందర్భంగా జరిగిన సభలకు మండల కార్యదర్శి కుర్సం ముత్యాలరావు అధ్యక్షతన జరిగిన సభలో,పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అమర్లపూడి రాము మాట్లాడుతూ భారతదేశంలో అసమానతలు,దోపిడి, పీడన లేని రాజ్యం కోసం అనేకమంది విప్లవకారులు వారి ప్రాణాలను తృణప్రాయం అర్పించారని వారున్నారు దేశంలో అణగారిన పేదలను సమీకరించి భూమికోసం, బుక్తికోసం,ఈ దేశ విముక్తి కోసం, దున్నేవానికి భూమి కావాలని సమీకరించి ప్రజా ఉద్యమాల ద్వారా భూమిపంచిన.చరిత్ర భారతవిప్లవ కమ్యూనిస్టు పార్టీకి ఉందని వారు అన్నారు ఈ మహా ఉద్యమ పోరాటంలో 1969 నుండి నాటి వరకు చారు మజుందార్, దేవరపల్లి వెంకటేశ్వరరావు, తరిమెళ్ళ నాగిరెడ్డి, చంద్ర పుల్లారెడ్డి, రాయల సుభాష్ చంద్రబోస్. ధర్మన్న, పూనెం లింగన్న, రాయల చంద్రశేఖర్, ఏనుగు అప్పయ్య, బత్తుల వెంకటేశ్వరరావు డివి కృష్ణ,కాచనపల్లి అమరవీరులు చంద్ర కృష్ణమూర్తి, పగడాల వెంకన్న అనేకమంది విప్లవ వీరులు సమాజ మార్పు కోసం సమ సమాజం రావాలని భారత దేశంలో సోషలిస్టు వ్యవస్థ రావాలని జరిగిన పోరాటాలలో పోలీసు దొంగెదురు కాల్పుల్లో, అనారోగ్యాలతో మరణించారని అన్నారు

# కులవివక్షతను ఎదుర్కోవడానికే దళితుల ఆత్మ గౌరవ పోరాటం

మేకార్తి దినపత్రిక నవంబర్ 10



ఈ రోజు ఇల్లంతకుంట మండల కేంద్రంలో... ఏంఆర్ పీఎస్ మండల అధ్యక్షులు మంద రాజు మాదిగ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తలతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా ఏంఆర్ పిఎస్ జిల్లా కో కన్వీనర్ సావనపెల్లి రాకేష్ మాదిగ గారు, విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మండల ప్రజా సమస్యల పరిష్కారానికి కై ఈ రోజు రాజకీయ పార్టీలకు అతీతంగా ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశం అనివార్య కారణాల వల్ల వాయిదా వేయడం జరిగిందని తెలుపుతూ, సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయ మూర్తి బిఆర్ గవాయి దళితుడు కావడం వల్లనే దాడి జరిగిందని అన్నారు, ఏంఆర్ పీఎస్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మ శ్రీ. మంద కృష్ణ మాదిగ నేతృత్వం లో ఈ నెల నవంబర్ 17న, ఛలో ఢిల్లీ– దళితుల ఆత్మ గౌరవ ప్రదర్శన కార్యక్రమం విజయవంతం చేయడానికి ప్రతి మాదిగ బిడ్డ తరలి రావాలని కోరారు, ఈ కార్యక్రమం లో ఏంపిఎస్ జిల్లా అధికార ప్రతినిధి గుండ్రేడ్డి రాజు, ఎంఆర్ పిఎస్. మండల ఉపాధ్యక్షులు కాసుపాక సురేష్, ప్రధాన కార్యదర్శి సావనపెల్లి శంకర్ మాదిగ, ఎంఆర్ పిఎస్ నాయకులు బదుగు లింగం, సంపతి కొమురయ్య, తడ్కపెల్లి రాములు, ఎర్ర దేవరాజు, సావనపెల్లి ప్రభాకర్, కొమ్ముల మహేష్ , బోయిని మహేష్. తదితరులు పాల్గొన్నారు...

# మాగంటి సునీత గోపీనాథ్ ను అఖండ మెజారిటీతో గెలిపించాలి....ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

మేకార్తి దినపత్రిక నవంబర్ 10





జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపద్యంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ ఎర్రగడ్డలోని ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవస్థలను అన్ని భ్రష్టు పట్టించిందని ఆటో కార్మికులను ,మహిళలను అందరిని కూడా నమ్మించి మోసం చేసి అధికారంలోకి వచ్చిందని ఈ నెల 11వ తేదీన జరిగే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ పార్టీకి గట్టి బుద్ధి చెప్పాలని జూబ్లీహిల్స్ ఓటరు తీర్పు తెలంగాణ భవిష్యత్తుపై ఆధారపడి ఉందని అన్నారు. కారు గుర్తుపై ఓటు వేసి మాగంటి సునీత గోపీనాథ్ ను అఖండ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.

# కోటిలింగాల దేవస్థానం సింహద్వారానికి దాత సహాయంతో లైటింగ్ బోర్డ్ అమర్చే నా బీరెల్లి శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలియజేసిన ఆలయ చైర్మన్ పూదరి రమేష్ ఈవో కాంతరెడ్డి

మేకార్తి దినపత్రిక నవంబర్ 10



జగిత్యాల జిల్లా వెలగటూర్ మండలం కోటిలింగాల శ్రీ పార్వతి కోటేశ్వర స్వామి దేవస్థానం రాష్ట్ర రహదారిని ఆనుకుని ఉన్న (వెల్గటూర్ రోడ్డు నుండి కోటిలింగాల టెంపుల్ కి వెళ్లే దారి ) సింహద్వారానికి దాత సహకారంతో విద్యుత్ అలంకరణ మరియు ఆలయానికి వెళ్లే దారి దిక్సూచిని .తెలియజేసే విద్యుత్ కాంతుల బోర్డు ను సింహ ద్వారానికి దాత బిరెల్లి శ్రీనివాస్ (ఎంటర్ప్రైజెస్ వెల్గటూర్) చే లైటింగ్ బోర్డు అమర్చడం జరిగినది ఈ బోర్డు భక్తులకు స్వాగతం పలికే సింహాద్వారానికి ఏర్పాటుకు సహకరించిన బిరెల్లి శ్రీనివాస్ కి ఆలయ కమిటీ చైర్మన్ పూధరి రమేష్. ఈవో కాంత రెడ్డి ధర్మకర్తలు గుమ్ముల వెంకటేష్ రాపాక కోటయ్య రవి శ్రీను లు ధన్యవాదాలు తెలియజేశారు

# సైనిక సంక్షేమ జిల్లా అధికారి రవీందర్ కు సన్మానం

**- సహస్రార్జున ఆత్మీయ మిత్రమండలి ఆధ్వర్యంలో**

మేకార్తి దినపత్రిక నవంబర్ 10



ప్రాంతీయ సైనిక సంక్షేమ జిల్లా అధికారిగా ఇటీవల నియామకమైన దొండి రవీందర్ ను సహస్రార్జున ఆత్మీయ మిత్రమండలి సభ్యులు శాలువా, మెమెంటో తో ఘనంగా సన్మానం చేశారు. ఆర్మూర్ లోని పెర్కిట్ లో గల గుజరాతి నివేదన్ అతిథి గృహంలో ఆదివారం సన్మానం చేశారు. ఈ సందర్భంగా మిత్రమండలి సభ్యులు ఖాందేశ్ శ్రీనివాస్, గుజరాతి నివేదన్, డీజే దయానంద్, జెస్సు ఆనంద్ మాట్లాడుతూ ఆర్మూర్ పట్టణానికి చెందిన తమ కులస్తుడైన రవీందర్ జిల్లా స్థాయి అధికారిగా నియామకం కావడం పట్ల అభినందనలు తెలిపారు. రవీందర్ ఉద్యోగంలో చేరి అంచ లంచలుగా ఎదిగి జిల్లా స్థాయిలో ప్రాంతీయ సైనిక సంక్షేమ అధికారిగా బాధ్యతలు చేపట్టడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రానున్న రోజులలో రవీందర్ మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. క్షత్రియ విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉద్యోగాలు సాధించి పేరు ప్రఖ్యాతులు పొందాలని కోరారు.




# ఓటీటీలోకి 'ది బెంగాల్ ఫైల్స్'..

'ది కశ్మీర్ ఫైల్స్', 'ది తాష్కెంట్ ఫైల్స్' వంటి వివాదాస్పద చిత్రాలతో గుర్తింపు పొందిన దర్శకుడు వివేక్ రంజన్ అగ్నిహోత్రి దర్శకత్వంలో వచ్చిన మరో వివాదాస్పదమైన చిత్రం ది బెంగాల్ ఫైల్స్ . ఈ సినిమాను అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ పతాకంపై అభిషేక్ అగర్వాల్ నిర్మించారు. ఈ చిత్రం సెప్టెంబర్ 05న ప్రేక్షకుల ముందుకు వచ్చి డిజాస్టర్‌ను అందుకున్న విషయం తెలిసిందే. ఈ సినిమా బీజేపీ ప్రాపగండా సినిమా అంటూ ప్రేక్షకులు తిప్పికొట్టారు. అయితే థియేటర్‌లలో నిరాశపరిచిన ఈ చిత్రం తాజాగా ఓటీటీలోకి రాబోతుంది. ప్రముఖ ఓటీటీ వేదిక జీ5లో నవంబరు 21వ తేదీ నుంచి ఈ చిత్రం స్ట్రీమింగ్ కాబోతుంది. ఈ విషయాన్ని తెలియజేస్తూ జీ5 పోస్టర్‌ను పంచుకుంది. పల్లవి జోషి సహనిర్మాతగా వ్యవహరించిన ఈ చిత్రంలో మిథున్ చక్రవర్తి, అనుపమ్ ఖేర్, పల్లవి జోషి, గోవింద్ నామ్‌దేవ్ వంటి ప్రముఖ నటులు కీలక పాత్రల్లో నటించారు. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. ఇండియా - పాకిస్థాన్ విభజనకి ముందు బెంగాల్‌లో హిందు - ముస్లింల మధ్య జరిగిన అల్లర్ల ఆధారంగా ఈ సినిమాను తెరకెక్కించారు.

# వెండితెరపైకి మైఖేల్ జాక్సన్ జీవితం



తన ఆటపాటలతో ప్రపంచాన్ని ఉర్రూతలూగించిన పాప్ రారాజు మైఖేల్ జాక్సన్. పాప్ రంగంలో పేరొందిన స్టార్లు ఎందరైనా ఉండొచ్చుగాక.. వారందరికీ రోల్ మోడల్ మాత్రం మైఖేల్ జాక్సనే. అందుకే అందరూ ఆయన్ను 'కింగ్ ఆఫ్ పాప్' అంటారు. ప్రపంచవ్యాప్తంగా ఎంతోమందికి ప్రేరణగా నిలిచిన మహాకళాకారుడాయన. సాధారణ స్థాయి నుంచి సూపర్‌స్టార్‌గా మైఖేల్ ఎదిగిన వైనం ఓ అద్భుతమైతే.. ఆయన మరణం ఓ మిస్టరీ. ఈ కోణాలన్నింటినీ స్పృశిస్తూ.. త్వరలో ఆయన జీవితం హాలీవుడ్ తెరపైకి రానున్నది. సినిమా పేరు 'మైఖేల్'. జాఫర్ అనే హాలీవుడ్ నటుడు మైఖేల్ జాక్సన్ రోల్ పోషిస్తున్నారు. ఆంటోయిన్ ఫుక్వా దర్శకత్వంలో యూనివర్సల్ స్టూడియో నిర్మిస్తున్న ఈ చిత్రం వచ్చే ఏడాది ఏప్రిల్ 24న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్నది. ఈ సందర్భంగా విడుదల చేసిన సినిమా తాలూకు లేటెస్ట్ ట్రైలర్ ప్రస్తుతం గ్లోబల్ టాపిక్‌గా మారింది. అచ్చు మైఖేల్‌ని తలపించేలా తెరపై కనిపిస్తున్న జాఫర్‌ని చూసి, ప్రపంచవ్యాప్తంగా ఉన్న మైఖేల్ జాక్సన్ అభిమానులు ఆనందాన్నీ, ఆశ్చర్యాన్నీ వ్యక్తం చేస్తున్నారు. ఈ సినిమా డబ్బింగ్ వెర్షన్‌లపై ప్రస్తుతానికి ఎలాంటి సమాచారం లేదు.

# కథనార్‌లో నెగెటివ్ రోల్

అగ్ర కథానాయిక అనుష్కశెట్టి నటిస్తున్న తొలి మలయాళ చిత్రం 'కథనార్'. పీరియాడిక్ హారర్ థ్రిల్లర్ కథాంశమిది. జయసూర్య టైటిల్ రోల్‌ని పోషిస్తున్న ఈ చిత్రానికి రోజిన్ థామస్ దర్శకుడు. తొమ్మిదవ శతాబ్దం తాలూకు నేపథ్య కథాంశంతో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ఇటీవల అనుష్కశెట్టి పుట్టిన రోజు సందర్భంగా ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ చిత్రంలో ఆమె 'నీలా' అనే ఆత్మ పాత్రలో కనిపిస్తుందని, నెగెటివ్ ఛాయలతో ఈ పాత్ర సాగుతుందని చెబుతున్నారు. ఈ సినిమాలో నటించడం పట్ల పలు ఇంటర్వ్యూల్లో అనుష్కశెట్టి ఆనందం వ్యక్తం చేసింది. సుదీర్ఘ కెరీర్‌లో ఇప్పటివరకూ చేయని విభిన్న పాత్రను పోషిస్తున్నానని, ఇది మలయాళంలో తన కెరీర్‌కు శుభారంభాన్నిస్తుందని చెప్పింది. అతీత శక్తులు కలిగిన నీలా అనే మహిళగా ఆమె పాత్ర భిన్న కోణాల్లో సాగుతుందని చెబుతున్నారు. 'కథనార్'లోని ఆమె ఫస్ట్‌లుక్ సోషల్ మీడియాలో అందరినీ ఆకట్టుకుంటున్నది. ఈ చిత్రం త్వరలో విడుదలకు సిద్ధమవుతున్నది. అనుష్క తాజా తెలుగు చిత్రం 'ఘాటీ' ప్రేక్షకుల్ని అంతగా ఆకట్టుకోలేకపోయింది.





# హాలీవుడ్‌లో కూడా వివక్ష!

అగ్ర కథానాయిక దీపికా పదుకొణె హాలీవుడ్ ఇండస్ట్రీపై ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేసింది. భారతీయ నటీనటుల పట్ల అక్కడి వారు వివక్ష చూపిస్తుంటారని, అది అందరికీ తెలిసిన విషయమే అని పేర్కొంది. భారతీయ సినిమాలో తిరుగులేని గుర్తింపును దక్కించుకున్న ఈ మంగళూరు సోయగం హాలీవుడ్‌లో కూడా సత్తా చాటుతున్నది. 'ట్రిపుల్ ఎక్స్: రిటర్న్ ఆఫ్ గ్జాండర్ కేజ్' వంటి చిత్రాలతో పాటు పలు అంతర్జాతీయ ఉత్పత్తులకు ఆమె బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తూ గ్లోబల్ ఐకాన్‌గా పేరు తెచ్చుకుంది. ఓ ఇంటర్నేషనల్ న్యూస్ ఛానల్‌కు ఇచ్చిన తాజా ఇంటర్వ్యూలో దీపికా పదుకొణె హాలీవుడ్ ఇండస్ట్రీ గురించి మాట్లాడింది. 'అందరూ అనుకుంటున్నట్లుగా హాలీవుడ్‌లో ప్రతిదీ నిజాయితీగా, సక్రమంగా ఏమీ ఉండదు. భారతీయ నటీనటులు అక్కడ వివక్షను ఎదుర్కొంటారు. ముఖ్యంగా శరీర రంగు ఆధారంగా వివక్ష చూపిస్తుంటారు. ఉద్దేశ్యపూర్వకంగా అలాంటివి జరుగుతుంటాయి. స్కిన్ కలర్‌తో పాటు మన ఇంగ్లీష్ యాసపై కూడా అక్కడ చిన్నచూపు ఉంటుంది. అందుకే హాలీవుడ్‌లో అవకాశాలు దక్కించుకొని సక్సెస్ కావడం అంత సులభం కాదు. అయితే ఎలాంటి ప్రతికూల పరిస్థితులు ఎదురైనా సరే ఓ భారతీయురాలిగా నా గొంతును బలంగా వినిపించే ప్రయత్నం చేస్తుంటా. నా మూలాలను గౌరవించే వారితోనే పనిచేస్తానని నిక్కచ్చిగా చెబుతాను' అని దీపికా పదుకొణె పేర్కొంది. 'స్పిరిట్' 'కల్కి' వంటి పాన్ ఇండియా తెలుగు చిత్రాల నుంచి దీపికా పదుకొణె తొలగింపు వ్యవహారం జాతీయ స్థాయిలో సంచలనంగా మారిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో దీపికా పదుకొణె ప్రస్తుతం బాలీవుడ్, హాలీవుడ్ చిత్రాలపై దృష్టి పెడుతున్నది.

# హైపరాక్టివ్ సైక్ సిద్ధార్థ



శ్రీనందు, యామిని భాస్కర్ జంటగా నటిస్తున్న చిత్రం 'సైక్ సిద్ధార్థ'. వరుణ్‌రెడ్డి దర్శకుడు. స్పిరిట్ మీడియా, నందునెస్ కీప్ రోలింగ్ పిక్చర్స్ పతాకంపై శ్రీనందు, శ్యామ్‌సుందర్ రెడ్డి తుడి నిర్మిస్తున్నారు. శనివారం టీజర్‌ను రిలీజ్ చేశారు. ప్రతీ చిన్న విషయాన్ని హైపరాక్టివ్‌గా స్పందించే ఓ యువకుడు, అతని స్నేహితుల కారు ప్రయాణం నేపథ్యంలో టీజర్ ఆసక్తికరంగా సాగింది. తాను ఓ పరాజితుడినని చెప్పుకునే హీరోకు మిత్రులు ధైర్యాన్ని అందించడం ఈ క్రమంలో జరిగిన సంఘటనతో టీజర్ ఆకట్టుకుంది. నేటి యువతను దృష్టిలో పెట్టుకొని ఈ కథ రాసుకున్నానని, హీరో నందు పాత్రతో చాలా మంది యూత్ కనెక్ట్ అవుతారని, హైదరాబాద్ యాస సినిమాకు హైలైట్‌గా నిలుస్తుందని దర్శకుడు తెలిపారు. ప్రియాంక రెబెకా శ్రీనివాస్, సాక్షి అత్రి, మౌనిక తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: కె.ప్రకాష్ రెడ్డి, సంగీతం: స్మరణ్, రచన-దర్శకత్వం: వరుణ్ రెడ్డి.

PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com